RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
సెప్టెంబర్ : 26 గురువారం సంపుటి : 28 సంచిక : 230



## మాజీ ఎంపీ మాగుంట పార్వతమ్మ మృతి

2లో

# బాబు గారు... ఇదేం లెక్క సార్....!

## - కూటమి లో పదవుల లొల్లి



(అగ్ని ప్రతినిధి, అమరావతి)

తెలుగు తమ్ముళ్లు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న నామినేటెడ్ పదవుల తొలి జాబితా విడుదల చేశారు చంద్రబాబు.అయితే అందరూ ఊహించింది వేరు...వచ్చిన జాబితాలో ఉన్న పేర్లు వేరు. ఒక్క మాటలో చెప్పాలంటే.. అనుకున్నది ఒక్కటి... అయ్యింది ఒక్కటి అన్నట్లుగా చంద్రబాబు అందరికీ షాక్ ఇచ్చారు. తొలి నుంచి చెపుతున్నట్లే చేసినప్పటికీ...కొన్ని లెక్కలు మాత్రం పూర్తిగా తప్పిపోయాయనేది వాస్తవం. నామినేటెడ్ పదవుల జాబితాలో అందరూ మొదటగా తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు ఉంటుందని భావించారు. కానీ అది ఇవ్వలేదు. అలాగే... ప్రధాన కార్పొరేషన్లకు తొలి నుంచి అనుకుంటున్న పేర్లు ఏ మాత్రం లేవు అనేది వాస్తవం.

పొత్తులో భాగంగా సీట్లు త్యాగం చేసిన వారికి, పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి గుర్తింపు ఉంటుందని... వారికే నామినేటెడ్ పదవులు దక్కుతాయని చంద్రబాబు తొలి నుంచి చెబుతున్నారు. అయితే తొలి జాబితాలో మాత్రం... ఆలాంటి వారికి సరైన న్యాయం జరగలేదు అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మాజీ మంత్రి దేవినేని ఉమా కు మైలవరం నియోజకవర్గం టికెట్ కేటాయించలేదు చంద్రబాబు. అక్కడ నుంచి వసంత కృష్ణప్రసాద్ పోటీ చేసి గెలిచారు. దీంతో దేవినేని ఉమకు ఆర్టీసీ ఛైర్మన్ అనే ప్రచారం జోరుగా జరిగింది. అయితే తాజా జాబితాలో ఆ పదవి కొనకళ్ల నారాయణకు 2లో

## వాగులో చిక్కుకున్న ఆర్టీసీ బస్సు




### - ప్రయాణికులు సేఫ్

అగ్ని న్యూస్,పొదిలి (సెప్టెంబర్ 25) : మండలంలో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి బట్టువారిపల్లె పెద్దవాగు పొంగి పొర్లుతుంది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. బుధవారం ఉదయం రోడ్డుపై ప్రవహిస్తున్న వాగులో ఆర్టీసీ బస్సు ఇరుక్కోవడంతో వెంటనే జెసిబి సహాయంతో బస్సును బయటికి తీశారు. బస్సు లో ఉన్న ప్రయాణీకులు భయాందోళనకు గురయ్యారు.దీంతో వాగులో వాహనాలు వెళ్లకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు .భారీ వర్షానికి గతంలో ఎన్నోసార్లు ఈ రోడ్డుపై ప్రవహిస్తున్న వాగులో 2లో

## గోపుర నిర్మాణాల కోసం వసూలు చేసిన ప్రతి పైసా కి లెక్క ఉంది




- తప్పుడు ఆరోపణలు తగదు
- మీడియాతో చెన్నకేశవ స్వామి ఆలయం మాజీ చైర్మన్ పెనుగొండ

2లో

# వైసీపీ భవిష్యత్తు ఏమిటో...?

## - దిక్కుతోచని స్థితిలో నాయకులు



(అగ్ని ప్రతినిధి, అమరావతి) తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలపై కనీస అవగాహన ఉన్న ఏ ఇద్దరు కలిసినా సరే... ముందుగా మాట్లాడుకునే మాట... వైసీపీ పరిస్థితి ఏమిటీ...అసలు పార్టీకి భవిష్యత్తు ఉందా... ఈ సంక్షోభాల నుంచి వైసీపీ కోలుకుంటుందా...అనే ప్రశ్నలే తలెత్తుతున్నాయి. నిజమే... రాజకీయాల గురించి ఏ మాత్రం అవగాహన ఉన్న వాళ్లు అయినా సరే.. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో... ఇవే ప్రశ్నలు వేసుకుంటున్నారు. ఐదేళ్లు అధికారం అనుభవించిన వైఎస్ జగన్‌కు ఇప్పుడు వరుస దెబ్బలు తగులుతున్నాయి. అవి కూడా మామూలుగా కాదు... గుక్క తిప్పుకోలేనటువంటి దెబ్బలు తగులుతున్నాయి. ఇన్ని రోజులు అత్యంత ఆప్తులుగా నమ్మిన వారే పార్టీకి గుడ్ బై చెప్పేస్తున్నారు. అదే సమయంలో జగన్ చెప్పిందే వేదం అన్నట్లుగా పాటించిన అధికారులు కేసుల ఉచ్చులో చిక్కుకుని విలవిలలాడిపోతున్నారు. కొంత మంది అధికారులు అయితే...మాకెందుకు వచ్చింది అన్నట్లుగా ఇప్పటికే జగన్‌కు టాటా చెప్పేసి... ఇతర దేశాలకు చెక్కేస్తున్నారు. ఐదేళ్ల జగన్ పాలనలో మద్యం, ఇసుక, మైనింగ్ మాఫియా విపరీతంగా ఉందనేది బహిరంగ రహస్యం.కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానంగా ఈ మూడు అంశాలపైనే దృష్టి పెట్టారు. మద్యం మాఫియా వెనుక ఉన్న వాసుదేవరెడ్డిపైన ఇప్పటికే ఏసీబీ కేసు నమోదు చేశారు. ఇసుక మాఫీయాకు అండగా నిలిచిన గనుల వెంకటరెడ్డి... సముద్ర మార్గంలో విదేశాలకు పారిపోయినట్లు ఇప్పటికే అధికారులు గుర్తించారు. ఇక జగన్ వెంటే ఉంటూ... షాడో సీఎంగా వ్యవహరించిన సకల శాఖ మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి కూడా ప్రస్తుతం ఎక్కడా కనిపించటం లేదు. జగనన్న 2లో

## మాజీ ఎంపీ మాగుంట పార్వతమ్మ మృతి

**మొదటి పేజి తరువాయి**

అగ్ని న్యూస్,ఒంగోలు(సెప్టెంబర్ 25) : మాజీ పార్లమెంటు సభ్యురాలు దివంగత ఎంపీ మాగుంట సుబ్బరామిరెడ్డి సతీమణి మాగుంట పార్వతమ్మ అనారోగ్య కారణంగా బుధవారం ఉదయం గం. 06:15 లకు చెన్నై లోని అపోలో ఆసుపత్రిలో లో చికిత్స పొందుతూ మరణించారు. ఆమె మరిది ప్రస్తుతం ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి. మాగుంట పార్వతమ్మ మృతి పట్ల ప్రకాశం, నెల్లూరు జిల్లాల అభిమానులు, పలువురు నాయకులు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## వాగులో చిక్కుకున్న ఆర్టీసీ బస్సు

**మొదటి పేజి తరువాయి**

వాహనాలు ఇరుక్కున్న పరిస్థితి నెలకొంది.మండలం లోని రామాపురం చెరువులో కి పెద్దవాగు లోని నీరు చేరుతుంది అని అధికారులు తెలిపారు.

## గోపుర నిర్మాణాల కోసం వసూలు చేసిన ప్రతి పైసా కి లెక్క ఉంది

**మొదటి పేజి తరువాయి**

అగ్ని న్యూస్,మార్కాపురం(సెప్టెంబర్ 25) : పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం నాలుగు గోపురాలు, రంగనాయక మండపం, ఆంజనేయ స్వామి ఆలయం, భేరి మండప నిర్మాణాల కోసం భక్తుల వద్ద నుండి సేకరించిన ప్రతి పైసా కు లెక్క ఉందని, రసీదులు ఉన్నాయని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ పెనుగొండ కేశవరావు స్పష్టం చేశారు. బుధవారం ఆయన పలువురు కమిటీ మాజీ ప్రతినిధులతో కలిసి ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పెనుగొండ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి ఆశీస్సులతో తాము ఆలయ కమిటీ బాధ్యతలు చేపట్టి నాలుగు గోపురాలు, ఇతర నిర్మాణాల కోసం సంకల్పం తీసుకున్నామన్నారు. ఇందుకు గాను దాదాపు 11కోట్ల రూపాయల అంచనాలు వేసి దాతల వద్ద నుండి విరాళాలు సేకరించే పని ప్రారంభించామన్నారు. 8 కోట్లకు పైగా దాతల ద్వారా, రెండు కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. కోటి రూపాయలు కి పైగా ఇంకా అవసరం ఉందని వివరించారు. ఇప్పటివరకు దాతలు ఇచ్చినది, ప్రభుత్వం నుండి వచ్చినది మొత్తం 8,25,99,028 రూపాయలు కాగా,8,28,99 వేల రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు. హామీలు ఇచ్చిన భక్తుల నుంచి ఇంకా డబ్బులు వసూలు చేయాల్సి ఉంది అని అన్నారు. ప్రతి పైసా కి లెక్క ఉంది, రసీదులు ఉన్నాయని, దాతలకు అనుమానం ఉంటే మా వద్దకు వచ్చి నివృత్తి చేసుకోవాలి అని కోరారు. ఒకరిద్దరు లెక్కల విషయం లో తప్పుడు ఆరోపణలు చేయడం విచారకరం అని కేశవరావు ఆవేదన వ్యక్తం చేశారు. విలేకరుల సమావేశంలో గోపాలుని హరిహర రావు,సూరె సురేంద్ర,పిన్నిక చక్రపాణి, సుబ్రహ్మణ్యం, రమేష్, ప్రసాద్ లు పాల్గొన్నారు.

పంతులు
మెస్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

## బాబు గారు... ఇదేం లెక్క సార్....!

**మొదటి పేజి తరువాయి**

కేటాయించారు. పైగా జాబితాలో దేవినేని పేరు ఎక్కడా లేదు.ఇక మరో నేత ప్రొద్దుటూరు నియోజకవర్గానికి చెందిన ఉక్కు ప్రవీణ్ అలియాస్ డా.ప్రవీణ్ కుమార్ రెడ్డి. దాదాపు పదేళ్ల పాటు ప్రొద్దుటూరు నియోజకవర్గంలో వైసీపీ నేతలను ధీటుగా ఎదుర్కొన్నారు. అలాగే గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రవీణ్ పైన దాదాపు 35 కేసులు పెట్టారు. అయితే చివరి నిమిషంలో వరద రాజులరెడ్డికి టికెట్ ఇవ్వడంతో... ప్రవీణ్ సైలెంట్ అయ్యారు. నామినేటెడ్ పదవి ఇస్తామంటూ నారా లోకేశ్ స్వయంగా హామీ ఇచ్చారు కూడా. ఏపీఐఐసీ పదవి వస్తుందనిప్రవీణ్ ఎంతో ఆశ పడ్డారు. అయితే ఆ పదవిని మాజీ ఎమ్మెల్యే మంతెన రామరాజుకు కేటాయించారు. ఫస్ట్ లిస్టులో ప్రవీణ్ పేరు కనిపించలేదు.పార్టీ అధికార ప్రతినిధి పట్టాభి కి కూడా నామినేటెడ్ పదవి వస్తుందని గంపెడాశ పెట్టుకున్నారు. ఆయనకు పౌర సరఫరాల కార్పొరేషన్ లేదా విత్తనాభివృద్ధి కార్పొరేషన్ వస్తుందని భావించారు. పట్టాభి పైన వైసీపీ నేతలు, రౌడీ మూకలు దాడి కూడా చేశాయి. దాదాపు నెల రోజుల పాటు జైలు జీవితం కూడా గడిపారు. ఇంటి మీదకు వెళ్లి హత్యాయత్నం కూడా చేశారు. దీంతో పదవి గ్యారెంటీ అని భావించిన పట్టాభి కి చంద్రబాబు షాక్ ఇచ్చారు. పౌర సరఫరాల కార్పొరేషన్ ఛైర్మన్‌గా జనసేన కు చెందిన సీతారామ సుధీర్, విత్తానాభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్‌గా మన్నే సుబ్బారెడ్డి కి అవకాశం కల్పించారు.మరో మహిళా నేత ఆచంట సునీత కూడా మహిళా కమిషన్ ఛైర్మన్ పదవి వస్తుందని భావిస్తున్నారు. దాదాపు 20 ఏళ్లుగా పార్టీ లోనే కొనసాగుతూ... పలు రాష్ట్ర స్థాయి పదవులు నిర్వహించారు. ఐదేళ్లుగా అంగన్వాడీ, డ్వాక్రా సాధికారిత సమితి టీడీపీ రాష్ట్ర అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు కూడా. మహిళాకమిషన్ ఛైర్మన్ పదవి కోసం అటు మాజీ మంత్రి పీతల సుజాత పేరు కూడా బలంగానే వినిపించింది. అయితే ఫస్ట్ లిస్ట్‌లో పీతల సుజాతకు స్టేట్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఛైర్మన్ గా అవకాశం కల్పించారు. కానీ ఆచంట సునీత పేరు మాత్రం జాబితాలో లేదు. అయితే మహిళా కమిషన్ ఛైర్మన్ పదవి కూడా ఎవరికీకేటాయించక పోవడంతో... రెండో జాబితాలో పేరు ఉంటుందనే ధీమాతో ఉన్నారు. ఇక టీటీడీ బోర్డు కూడా చంద్రబాబు ప్రకటించలేదు. వీటితో పాటు శ్రీశైలంట్రస్ట్ బోర్డు, ఎస్సీ కార్పొరేషన్, ఎస్టీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్ పదవులు ఇప్పటికీ ప్రకటించలేదు. దీంతో ఎవరికి అవకాశం ఉంటుందో.. చంద్రబాబు ఎవరి పేరు చదువు తారో అని నేతలంతా టెన్షన్ పడుతున్నారు.

## వైసీపీ భవిష్యత్తు ఏమిటీ...?

**మొదటి పేజి తరువాయి**

అంటూ తిరిగిన నేతలు కూడా కనుచూపు మేరలో కనిపించటం లేదు. బాలినేని వంటి సమీప బంధువులు కూడా జగన్‌పైన ఆరోపణలు చేసి పార్టీ మారుతున్నారు. మోపిదేవి, ఆర్.కృష్ణయ్య, బీద మస్తాన్ రావు ఇప్పటికే ఎంపీ పదవులకు రాజీనామా చేసేశారు. ఇలాంటి సమయంలో తిరుమల లడ్డూ వ్యవహారం వైసీపీకి కావాల్సినంత చెడ్డ పేరు తెచ్చిపెట్టింది. లడ్డూ ప్రసాదానికి వినియోగించే నెయ్యిని వైసీపీ హాయంలో కల్తీ చేశారని... తిరుమలో వైవీ సుబ్బారెడ్డి హయాంలో ఇష్టం వచ్చినట్లుగా అక్రమాలు జరిగాయని... వందల కోట్ల రూపాయల నిధుల గోల్ మాల్ జరిగినట్లు ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఆరోపణలు చేస్తోంది. దీనిపై సిట్ బృందాన్ని కూడా విచారణకు ఆదేశించారు. ఇది సున్నీత వ్యవహారం కావడంతో.. వైసీపీ మెడకు చుట్టుకుంది. ప్రతి హిందువులకు చెందిన అంశం కావడంతో పాటు... ఐదేళ్ల వైసీపీ పాలనలో తిరుమల కొండపై భోజనం సరిగా లేక పోవడం, వసతి గదుల ధరలు పెంచడం, దర్శనాల కేటాయింపు వీఐపీల తాకిడి,శ్రీ వాణి ట్రస్టుపపై ఆరోపణలు... ఇలా ఎన్నో అంశాలు వైసీపీని ఇరుకున పెడుతున్నాయి. ఈ అంశాల నుంచి తప్పించుకునేందుకు ఎంత ప్రయత్నం చేసినప్పటికీ... కూటమి పార్టీలతో పాటు హిందూ ధార్మిక సంఘాలు కూడా ఆరోపణలు చేయడంతో... వైసీపీ నేతలకు ఏంచేయాలో కూడా పాలుపోవడం లేదు. ఓ వైపు నేతలంతా వెళ్లిపోవడం...మరోవైపు సున్నిత అంశంపై వివాదం... దీంతో.. వైసీపీ భవిష్యత్తు ఏమిటీ అనే ప్రశ్న తలెత్తుతోంది.

## బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ను కలిసిన బిజెపి నేత పివి



అగ్ని న్యూస్, మార్కాపురం(సెప్టెంబర్ 25) : అమరావతి సచివాలయం నందు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత ను మార్కాపురం భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి నియోజకవర్గం లోని సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కాపురం డివిజన్ పరిధిలో బీసీ హాస్టల్స్ సరైన వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థులకు హాస్టల్ నందు వసతులు ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా అద్దె భవనాల్లో ఉన్న హాస్టల్స్ ను ప్రభుత్వం నూతనంగా బీసీ హాస్టల్స్ నిర్మించి ఈ ప్రాంతానికి అందించాలని కోరారు. స్వయంగా సంక్షేమ శాఖ మంత్రి ఈ ప్రాంతంలో పర్యటించి స్థితిగతులను గమనించాలని కోరినట్లు కృష్ణారావు తెలిపారు.

# జోరుగా బెల్ట్ షాపుల దందా



## - గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు

అగ్ని న్యూస్,మార్కాపురం(సెప్టెంబర్ 25) : పట్టణంతో పాటు మండలంలో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతోంది. అక్రమ మద్యం వ్యాపారం, బెల్ట్ షాపులపై నిఘా పెట్టాల్సిన అధికారులు, సిబ్బంది లోపాయికారీగా బెల్ట్ షాపుల నిర్వాహకులతో సంబంధాలు పెట్టుకున్నారని పట్టణం లో చర్చ జరుగుతోంది. దీంతో బెల్ట్‌షాపుల నిర్వాహకుల వ్యవహారం మూడు ఫుల్లు లు, ఆరు క్వార్టర్లు గా మారింది. ఫలితంగా బెల్ట్ షాపులు విచ్చలవిడిగా పెరిగిపోయాయి. బెల్ట్ షాపుల నిర్వాహకుల నుంచి అధికారులు, సిబ్బంది నెలవారీ మామూళ్ళు తీసుకుంటున్నారన్న విమర్శలు వినవస్తున్నాయి. అధికారులు బెల్ట్ షాపులకు ముకుతాడు వేస్తారా లేదా తామే ముకుతాడు వేసుకుని చోద్యం చూస్తూ ఉంటారా అని జనం గుసగుసలాడుకుంటున్నారు.

# కే.కొత్తపల్లి లో ఇది మంచి ప్రభుత్వం



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 25): మండలంలోని కే.కొత్తపల్లి గ్రామ పంచాయతీలో బుధవారం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ మట్టం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం నాయకులు ఇంటింటికి తిరిగి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమం ఊరువాడ రాష్ట్రం మొత్తం జరుగుతుందని కూటమి ప్రభుత్వం వచ్చిన 100 రోజుల కే నిరుద్యోగ యువతకు అండగా మెగా డీఎస్సీ బర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, పెన్షన్ ఒకే సారి వేయి రూపాయలు పెంచి మొదటి నెలలో 7 వేల రూపాయలు పెన్షన్ అందజేశారని ఉద్యోగులకు ఒకటో తారీకునే జీతాలు పడుతున్నాయని విజయవాడ వరద ముప్పుతో అల్లాడుతున్న ముంపు బాధితులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిద్రాహారాలు మాని వారిని రక్షించాలని ఇంటింటికి వెళ్లి ప్రజలకు అండగా నిలిచారన్నారు. పేద ప్రజల కోసం ఆకలి తీర్చాలి అనే లక్ష్యంతో ఐదు రూపాయలకే భోజనం అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసి ప్రజల గుండెల్లో గుడి కట్టు కున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, పంచాయతీ సెక్రెటరీ ఓబుల్ రెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ 108వ జయంతి వేడుకలు

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (సెప్టెంబర్ 25): తత్వవేత్త, సిద్ధాంతకర్త, పత్రిక సంపాదకుడు, రాష్ట్రీయ స్వయం సేవ సంఘం మాజీ అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ సిద్ధాంతకర్త పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయ 108వ జయంతి సందర్భంగా ఎర్రగొండపాలెం లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గ ఇన్చార్జి ఎనుముల నాగేశ్వర ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు మాదాల సూర్యనారాయణ ఆధ్వర్యంలో మండల బిజెపి నాయకులు పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ చిన్న తనం నుండే చదువులో చురుగ్గా రాణించారని, ఎన్నో అవార్డులు అందుకు న్నారని, ఈ దేశం యొక్క అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారని , వారు జీవితంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని నిరంతరం దేశం కోసం,సమాజం కోసం పూర్తిగా వారి జీవితాన్ని అర్పించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. వారి ఆశయ సాధనకు అనుగుణంగా బిజెపి ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మాదాల సూర్యనారాయణ, బిజెపి సీనియర్ నాయకులు ఆతుకూరి రామయ్య, దొంత బాదరయ్య గౌడ్, ప్రతాపరెడ్డి, జిల్లా కార్యదర్శి అశోక్ కుమార్ ,చేతివృత్తుల స్టేట్ నెంబర్ నాగాచారి,బిజెపి నాయకులు పోసాని శ్రీరాములు ,పెద్దన్న, లోకేష్,భాష మొదలగు వారు పాల్గొన్నారు.

# చెకుముకి సంబరాలు విజయవంతం



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 25): జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు వివిధ పాఠశాలలలో బుధవారం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ చెకుముకి సంబరాల పరీక్షలో 1000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెకుముకి సైన్స్ సంబరాల ప్రశ్నాపత్రాలను అరవింద సమగ్ర విద్యాకేంద్రంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ఆరోగ్య కన్వీనర్ డాక్టర్ బి.శరత్, ప్రిన్సిపల్ చింత వాణి రాధాకృష్ణ, జన విజ్ఞాన వేదిక నాయకులు ఏనుగుల రవికుమార్, ఏనుగుల శివ, కే మల్లికార్జున, నారాయణరెడ్డి లు ఆవిష్కరించడం జరిగింది. అలాగే జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.శ్రీదేవి, రమాదేవి రుక్సానా, ఉమాదేవి లు ఆవిష్కరించారు. నారాయణ టెక్నో స్కూల్ లో ఆ పాఠశాల ప్రిన్సిపల్ చిదా కిషోర్ కుమార్, ఆ పాఠశాల డీన్ ఎం.శశిధర్, ఆవిష్కరించారు. కమల హైస్కూల్లో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.పి పుల్లయ్య ,ఒబినబోయిన రామాంజనేయులు, మండ్ల సాయిబాబా లు ఆవిష్కరించారు. సాయి బాలాజీ పాఠశాలలో ఆ పాఠశాల ప్రిన్సిపల్ సయ్యద్ మస్తాన్, వైస్ ప్రిన్సిపల్ ఎనిబెర రాజశేఖర్, గోళ్ల సురేంద్ర, భీమిశెట్టి సుబ్బారావు, టీ నాగేశ్వరరావు లు ఆవిష్కరించారు. వాసవి హైస్కూల్లో ఆ పాఠశాల ప్రిన్సిపల్ కందెపు రంగయ్య, డైరెక్టర్ కందేరపు రంజిత్,సైన్స్ ఉపాధ్యాయులు అపర్ణ,ఎండి బాబు ఆవిష్కరించారు. సాయి చైతన్య హైస్కూల్లో ఆ పాఠశాల కరస్పాండెంట్ ఎం చంద్రశేఖర్, ప్రిన్సిపల్ ఎం శ్రీనివాసులు, సాదినేని సాయికృష్ణ, శంకర్ రెడ్డి లు ఆవిష్కరించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## సీసీ రోడ్లు ను ముంచేసిన మురుగు




8 ప్రకాశం PRAKASAM

మీర్జాపేట లో సిసి రోడ్డును ముంచేసిన మురుగు

అగ్ని న్యూస్,తర్లుపాడు (సెప్టెంబర్ 24):కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛత హి సేవ అంటూ కార్యక్రమాలు నిర్వహిస్తున్నా అధికారులు మాత్రం స్వచ్ఛ తహ కార్యక్రమాలకే పరిమితం అవడం వలన గ్రామాలలో స్వచ్ఛత కరువైన పరిస్థితి కనిపిస్తుంది.వివరాలు ఇలా ఉన్నాయి. తర్లుపాడు మండలం మీర్జా పేట గ్రామంలో గల బస్టాండ్ బ్రహ్మంగారి గుడి వద్దకు వెళ్లే దారి లో మురుగు నీరును తలపిస్తూ అధ్వానంగా దుర్వాసన వెదజల్లుతూ ఆ నీటిపై కీటకాలు ముసురుతూ రోడ్డుపై మురుగునీరు ప్రవహిస్తూ ఆ మార్గంలో మురుగు నీటిపై బాటసారులు నడుస్తూ పోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఆ రోడ్డులో ఇరువైపులా కాలువలు పూడి మురుగు నీరు పోలేని దుస్థితి నెలకొంది.మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తుండటంతో ప్రజలు విష జ్వరాల భారిన పడే పరిస్థితి ఏర్పడింది. ప్రజలు ఎన్నిసార్లు పంచాయితీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినప్పటికి నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు అంటున్నారు. పూడికలు తీపించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**- అగ్ని కథనానికి స్పందన**

అగ్ని న్యూస్,తర్లుపాడు: మండలం లోని మీర్జాపేట గ్రామంలో గల సీసీ రోడ్డు ను ముంచేసిన మురుగు నీరు అనే అగ్ని న్యూస్ కథనానికి పంచాయతీ కార్యదర్శి స్పందించారు. ఆ రోడ్డు పై మురుగు ను తొలగించి కాలువలో మురుగు ని తొలగించారు. దీంతో అ గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. అగ్ని కథనం వల్ల మా గ్రామం లో మురుగు కాలువలు బాగుపడ్డాయని, అధికారులు ప్రజల బాధలు గుర్తించాలని కోరారు.



## తిప్పాయపాలెం లో పోషకాహార మాసోత్సవం

అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 25): మండలం లోని తిప్పాయపాలెం సెక్టారు లో 25 మంది అంగన్వాడీ టీచర్స్ కలసి బెస్త కాలనీ అంగన్వాడీ సెంటర్ నందు పోషకాహార మాసోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ సుశీలా దేవి పాల్గొన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు. కలిగిన ఆహార పదార్థాల గురించి వివరించారు. వీటిని తీసుకోవడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి కలిగి ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ప్రతి ఒక్కరు సరైన ఆహారం తీసుకోవాలని. చిరుధాన్యాలు వాడడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందగలుగుతారని తెలిపారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాల పరిధిలో అందచేసే పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలని,సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ అరుణ, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు,తల్లులు, బాలింతలు, కిశోర బాలికలు హాజరయ్యారు.

## పశు భీమా ను సద్వినియోగం చేసుకోవాలి



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (సెప్టెంబర్ 25): మండలం లోని మొగుళ్ళ పల్లి, గురిజేపల్లి గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, ఆయా గ్రామ రైతులతో కలిసి గ్రామాల్లో సాగు చేస్తున్న ప్రత్తి, మిరప, కంది పొలాలను క్షేత్ర స్థాయి లో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కె.వి. శేషారెడ్డి మాట్లాడుతూ పొలం పిలుస్తోంది కార్యక్రమము ప్రతి మంగళవారం, బుధవారం రోజుకు రెండు గ్రామాల చొప్పున జరుగుతుందని తెలిపారు. రైతు సోదరులు హాజరై ప్రస్తుతం సాగు చేసిన పంటల యాజమాన్య పద్ధతులు తెలుసుకోవాలని తెలిపారు. అలాగే పశువైద్య అధికారి డాక్టర్ డి.మంత్రు నాయక్ మాట్లాడుతూ పాడి పరిశ్రమ ఉన్న ప్రతి ఒక్కరూ పశువుల భీమా పథకం కింద ఇన్సూరెన్స్ చేసుకోవాలి అని తెలిపారు.ఇలా చేయటం వలన మూడు సంవత్సరాల వరకు గేదెలకు ఏమైనా జరిగితే భీమా వర్తిస్తుంది అని వివరించారు.అలాగే ఉద్యానశాఖ అధికారి పి.ఆదిరెడ్డి మాట్లాడుతూ మిరప పంటలలో నాటిన మొదటి నుండి పురుగు, తెగుళ్ళ మందులు వాడకుండా సూక్ష్మ పోషక ఎరువులు మరియు లింగాకర్షక బుట్టలు , పసుపు,తెలుపు ,నీలం రంగు అట్టలను వాడి రసం పీల్చు పురుగుల ఉధృతి తగ్గించి ,పెట్టుబడి తగించవచ్చును అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె .వి.శేషారెడ్డి, ఉద్యాన శాఖ అధికారి పి.ఆది రెడ్డి,పశువైద్య అధికారి డాక్టర్ డి.మంత్రు నాయక్, ఏఈఓ యల్. మాల్యాద్రి రెడ్డి, యం ఐ ఎ ఎం రామయ్య, మార్కెట్ యార్డు ప్రతినిధి శ్రీను, ఆయా గ్రామ విఏఏ జి .జాషువా,షేక్ ఫయాజ్, వి ఏ ఎస్ షేక్. ఫజుల్లా గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

## వరి పంటలను పరిశీలించిన ఏ.ఓ దేవిరెడ్డి



అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 25): మండలంలోని పెద నాగులవరం, నికరంపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగంగా బుధవారం క్షేత్రపర్యటనకు వెళ్లిన ఏ.ఓ దేవిరెడ్డి శ్రీనివాసులు వరి పొలంను పరిశీలించి రైతులకు తగు సలహాలు సూచనలు ఇచ్చారు. ముందుగా నారు మడిలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించి, నారు మడి నుంచి నారు తీసేపుడు మొక్కలు లేత ఆకుపచ్చ రంగులో ఉండేలా చూసుకోవాలని, నాలుగు నుండి ఆరు ఆకులు ఉన్న నారును ఉపయోగించాలని తెలిపారు. ముదురు ఆకును నాటితే దిగుబడి తగ్గుతుందని కావున నారును 20 నుంచి 25 రోజుల వ్యవధిలో నారుమడి నుంచి తీసి ప్రధాన పొలం యందు నాటాలని తెలిపారు. అలానే వరి నాటిన తరువాత కాలి బాటలు తీసుకోవడం వలన, పైరుకు గాలి, వెలుతురు బాగా అందడంతో పాటు, ఎరువులు, పురుగు మందులు వేయడానికి కాలి బాటలు ఉపయోగం ఉంటుందని, చీడ పీడలు కొంతమేర అదుపులో ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పెద నాగుల వరం,నికరంపల్లి రైతు సేవా కేంద్రం సిబ్బంది నవ్య, గణేష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# వ్యవసాయాన్ని లాభసాటి చేసేందుకే పొలం పిలుస్తుంది




అగ్ని న్యూస్,తర్లుపాడు (సెప్టెంబర్ 25): మండలంలోని చెన్నారెడ్డిపల్లి, నాగేండ్ల ముడుపు గ్రామాలలో అధికారులు, రైతులు కంది,మిరప, వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి పరిశీలించారు. అనంతరం ఏఓ టి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కంది, వరి పంటలలో పచ్చ రొట్ట ఎరువులు వేయుట, జింకు వాడుట, విత్తన శుద్ధి చేయటం ద్వారా సేంద్రీయ వ్యవసాయ పద్ధతులను ఉపయోగించి పెట్టుబడి తగ్గించి అధిక దిగుబడులు పొందుట ద్వారా వ్యవసాయం లాభసాటి కాగలదని తెలియ జేశారు. కందిలో పెంకిపురుగు, రసం పీల్చు పురుగులను గమనించి వీటి నివారణకు ఎకరాకు ఎసిఫేట్ 300 గ్రాములు లేదా ఆక్టారా ఎకరాకు 80 గ్రాములు పిచికారి చేసి నివారించు కోవచ్చని అన్నారు. ఆకు చుట్టు పురుగు వచ్చే అవకాశం ఉన్నందున, పొలంలో గమనించినట్లయితే నివారణకు క్లోరిపైరీపాస్ 50శాతం, 250 మి లీం అసిఫెట్ 300 గ్రా కలిపి ఎకరాకు పిచికారి చేసుకుని నివారించు కోవచ్చని తెలిపారు. పశువైద్యాధికారిని డాక్టర్ ఎం నందన మాట్లాడుతూ పశువులలో వచ్చేటువంటి వ్యాధులు నివారణ చర్యల గురించి తెలియజేశారు. మైక్రో ఇరిగేషన్ అధికారి ఓబయ్య మాట్లాడుతూ 5 ఎకరాల్లోపు రైతులకు 90 శాతం, పైన ఉన్న రైతులకు 70 శాతం రాయితీపై డ్రిప్పులు అందిస్తామన్నారు.కార్యక్రమంలో సుబ్బారెడ్డి, టి ఓ పట్టు శాఖ, వెంకటేశ్వర్లు నాయక్, ఏ ఏం సి సూపర్వైజర్, గ్రామ పెద్దలు ఏ వెంకటేశ్వర్ రెడ్డి,కే వెంకటరెడ్డి,కే.చిన సత్యం, టి చలమారెడ్డి, జి. రామయ్య, డి శ్యాం ప్రసాద్, వి ఏ ఏ లు విష్ణు, వెంకట సుబ్బమ్మ ఇతర అధికారులు రైతులు పాల్గొన్నారు.

# అవకాశాలను వినియోగించుకుని లక్ష్య సాధన వైపు కదలాలి




– ఐ టి బిజినెస్ అండ్ టెక్నాలజీ లీడర్ గుండాల

అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 25): రోజు రోజుకు పెరుగుతున్న పోటీ ప్రపంచంలో అందుబాటు లో ఉన్న అవకాశాలను వినియోగించుకుంటూ సృజనాత్మకతతో ముందుకు వెళ్లాలని ఐటి బిజినెస్ అండ్ టెక్నాలజీ (ఐఐటి కలకత్తా) లీడర్ గుండాల నాగరాజు విద్యార్థులకు ఉద్బోధించారు. ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్సి, డేటా సైన్స్,మిషన్ లెర్నింగ్ ప్రాముఖ్యత అనే అంశంపై బుధవారం స్థానిక ఏ 1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు సెమినార్ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన నాగరాజు మాట్లాడుతూ కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుతూ మంచి విద్యా ప్రమాణాలను పెంపొందించుకునే విధంగా ఉండాలని అన్నారు. జీవితంలో రాణించాలంటే విద్యతో పాటు వినయం, భాష పై పట్టు,ఇతరులను ఆకట్టుకునే విధానం, ముఖ్యంగా సమయ పాలన కీలకమని, అలాగే సమాజంలో జరుగుతున్న మార్పులపై నిరంతరం అధ్యయనం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.అంకిత భావంతో పాటు కష్టపడి పనిచేసే వారికి ఈ విశాల ప్రపంచంలో ఎన్నో అవకాశాలు అందుబాటులో ఉంటాయని సూచించారు. కొంత మందికి తొలి ప్రయత్నంలోనే ఉద్యోగ అవకాశాలు రాలేదని నిరాశ నిస్పృహలకు లోనవుతుంటారని, ఇది సరైంది కాదని, అలా కాకుండా తొలి ప్రయత్నం ఒక అనుభవం క్రింద తీసుకొని అడుగులు వేసి విజయం సాధించిన వాళ్ళు ఎక్కువ శాతం వున్నారని, అటువంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు.అలాగే తక్కువ పెట్టుబడితో వ్యాపారాలు చేసి అంచెలంచెలుగా ఉన్నత శిఖరాలకు ఎంతో మంది చేరుకున్నారని ఆయన అన్నారు.ఎట్టి పరిస్థితుల్లో కూడా ఏ ఒక్కరూ నిరాశ నిస్పృహలకు లోను కాకుండా ఆత్మస్థైర్యంతో అడుగులు వేయాలని అప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించడానికి అవకాశం ఉంటుందని ఐటీ బిజినెస్ అండ్ టెక్నాలజీ ( ఐ ఐ టి ఖరక్ పూర్) లీడర్ గుండాల నాగరాజు అన్నారు. కళాశాల చైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్ అలీ బేగ్ మాట్లాడుతూ తమ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు మంచి మంచి ఉద్యోగ అవకాశాలు రావడం హర్షనీయమని అన్నారు. నాణ్యమైన సాంకేతిక విద్యతోపాటు నైతిక విలువలు, మంచి క్రమశిక్షణ విద్యార్థులకు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మీర్జా మహమ్మద్ మసూద్ అలీబేగ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్ శ్రీధర్, ప్రొఫెసర్ ఎస్ కె మహమ్మద్ రఫ పాల్గొన్నారు.

# విద్యార్థులకు రక్త వర్గీకరణ పరీక్షలపై అవగాహన




అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల (సెప్టెంబర్ 25): స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు రక్త వర్గీకరణ పరీక్షల కార్యక్రమం బుధవారం (సాయి లక్ష్మి ల్యాబ్స్ మార్కాపురం) వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయిలక్ష్మీ ల్యాబ్స్ ఎం ఎల్.టి.బి. వెంకట నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు తప్పనిసరిగా బ్లడ్ గ్రూప్ ల గురించి తెలుసుకోవాలని తెలియజేశారు. ప్రతి విద్యార్థి సంవత్సరానికి ఒకసారి రక్తదానం చేయాలని తెలిపారు. రక్తదానం చేయుట వలన ఆపదలో ఉన్న వారిని ప్రమాదాల బారి నుండి కాపాడవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.సావిత్రి మాట్లాడుతూ రక్త గ్రూపు రకాలు, రక్తదానం చేయడం వలన కలిగే ప్రయోజనాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కె.విజయబాబు, ఎన్. జయసింహ, జీ.రమేష్,అతిధి అధ్యాపకులు, కళాశాల అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫ్రీ హోల్డ్ భూముల రి వెరిఫికేషన్



అగ్ని న్యూస్,తర్లుపాడు (సెప్టెంబర్ 25): తర్లుపాడు తహసీల్దార్ కార్యాలయం లో ఫ్రీ హోల్డ్ అసైన్మెంట్ భూముల రి వెరిఫికేషన్ పై ఒంగోలు ప్రత్యేక అధికారి పౌర సరఫరాల మేనేజర్ డిప్యుటీ కలెక్టర్ ఎంవీ సత్యనారాయణ, తహసీల్దార్, మండలంలోని వి ఆర్ ఓ, సర్వేయర్లకు సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తర్లుపాడు మండలంలో 3203 మంది లబ్ధిదారులకు గాను 5227 ఎకరాల అసైన్ ల్యాండ్ ఫ్రీ హోల్డ్ అయ్యిందని అందులో 94 లబ్ధిదారుల 194 ఎకరాలు భూమి ట్రాన్ సెక్షన్ జరిగిందని, 2003 సంవత్సరం కు ముందు అసైన్ మెంట్ కమిటీ ద్వారా ఎవరైతే లబ్ధిదారులు ఉండి అనువంశికంగా వస్తున్న వారికి కాకుండా ప్రభుత్వ ఆదేశానుసారం 2003 కమిటీ ముందు కాకుండా 2009,2013 కమిటీ ద్వారా ఫ్రీ హోల్డ్ లిస్ట్ లో ఉన్న వాటిపై రి వెరిఫికేషన్ పారదర్శకంగా చెయ్యాలని మీ భూమి డిప్యూటీ కలెక్టర్ ఎంవీ సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ జయవర్ధన్, మండలం లోని వి ఆర్ ఓ లు, సర్వేయర్లు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో:

RK అగ్ని న్యూస్ The Power Of Truth

26 గురువారం , సెప్టెంబర్ 2024

## పాఠశాల ఋణం తీర్చుకుంటున్న ఉపాధ్యాయులు కశ్శెట్టి జగన్







అగ్ని న్యూస్,తర్లుపాడు (సెప్టెంబర్ 25): మండల కేంద్రం తర్లుపాడు లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్తోజు సుధాకర్ 75 సంవత్సరాల వేడుకలు నిర్వహించటానికి పాఠశాల అభివృద్ధి కి విరాళాలు పూర్వ విద్యార్థుల నుండి సేకరిస్తున్నారుఈ తరుణంలో తర్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న కశ్శెట్టి జగన్, చదువులమ్మ ఋణం తీర్చుకుంటూ పూర్వ విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. 1991-1992 బ్యాచ్ లో పదవ తరగతి పూర్తి చేసుకొని లక్ష్మక్కపల్లి గ్రామములో మండల పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గా పనిచేస్తూ, తర్లుపాడు జిల్లా పరిషత్ పాఠశాల ఋణం తీర్చుకునేందుకు పూర్వ విద్యార్థులకు అన్ని 10వ తరగతి బ్యాచ్ ల విద్యార్థుల ఫోన్ నంబర్స్ సేకరించి ఓర్పుగా అందరికి కాల్ చేస్తూపాఠశాల అభివృద్ధి ఏమి చేస్తున్నారో వివరించి పూర్వ విద్యార్థుల నుండి 5 లక్షల విరాళాలు సేకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ బాబు కు అందించి ఆదర్శంగా నిలుస్తున్నాడు. అంతేకాకుండా 1991-1992 బ్యాచ్ లో ఒకడు అయిన కశెట్టి జగన్ వారి పదవ తరగతి మిత్రులను ఏకం చేసి గెట్ టూ గెధర్ చేసి 1991-1992అందరి సహకారం తో పాఠశాల ఆవరణలో 4.5 లక్షల తో స్టేజ్ నిర్మాణం చేపట్టి పాఠశాల అబవృద్ధికి తొడ్పడుతూ ప్రజల మన్ననలు పొందుతూ గ్రామం లో ఆదర్శంగా నిలుస్తున్నాడు.

## బొమ్మలాపురం లో పొలం పిలుస్తుంది కార్యక్రమం




అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల(సెప్టెంబర్ 25): మండలంలోని పెద్ద బొమ్మలాపురం, చిన్న గుడిపాడు గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ ప్రస్తుతం సాగులో ఉన్న ప్రత్తి, మిరప పంటలను క్షేత్ర పర్యటన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భన లో మిరప పంటలో సూక్ష్మ దాతు లోపల రాకుండా నివారించడానికి మిరప నాటిన 30 రోజుల నుండి నెలకొక సారి అన్ని సూక్ష్మ పోషకాలు కలిసిన మిశ్రమాన్ని ఆగ్రోమిన్ మాక్స్ 2.5 గ్రామ్స్ లేదా ఫార్ములా నెంబర్:6-2 గ్రామ్స్ లేదా ఫార్ములా నెంబర్:4-3 గ్రాముల /లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసినట్లయితే అధిక దిగుబడులు పొందవచ్చు. అలాగే ఈ పంట నమోదు, రైతు ఈ కేవైసీ గురించి, సీసీఆర్సీ కార్డులు, ప్రధాన మంత్రి పసల్ భీమా పథకం గురించి రైతులకు తెలిపారు.రబీ కాలంలో వర్షధార, తక్కువ కాల పరిమితి గల పంటలైన మినుము, అలసంద, జొన్న, శనగ పంటలు సాగు చేయాలనీ రైతులకు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో బీజేపీ మండల కన్వీనర్ గండి వీరారెడ్డి, టీడీపీ నాయకులు రమణారెడ్డి, వెంకట రమణ రెడ్డి చిన్న గుడిపాడు, టీడీపీ నాయకులు శేషాద్రి గ్రామ వ్యవసాయ సహాయకులు నీలా నాయక్, హరిజన నాయక్, వీఆర్వో రైతులు పాల్గొన్నారు.



## పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్న గూడూరి



అగ్ని న్యూస్,పెద్దారవీడు (సెప్టెంబర్ 25): మండలం లోని సుంకేసుల రైతు సేవ కేంద్రం దగ్గర బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి బుజ్జి బాయి మాట్లాడుతూ పత్తి పంటలో ప్రస్తుతం తీసుకోవాల్సిన జాగ్రత్తలు వాతావరణ సూచనలకు తగినట్లుగా తెగుళ్ళ, పురుగుల నివారణ చర్యలు ఎలా చేపట్టాలో ఆమె తెలియజేశారు. అంతేకాకుండా ప్రస్తుత సీజన్లో ఎక్కువగా వాతావరణ పరిస్థితులను అనుసరించి తెగుళ్లు రావడం జరుగుతుంది అని వాటిల్లో ఎక్కువగా వేరు కుళ్ళు తెగులు, వడలు తెగులు ఆల్టర్నేరీ ఆకుమచ్చ తెగులు , పక్షి కన్ను తెగులు వంటివి ఎక్కువగా సోకుతాయని వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గుర్తింపు లక్షణాలు రైతులకు తెలియజేశారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి బుజ్జి బాయి నియోజకవర్గఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు తో కలసి పొలం పిలుస్తుంది పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం పశుసంవర్ధక శాఖ డాక్టర్ బాలు నాయక్ మాట్లాడుతూ ప్రస్తుతం పశుసంవర్ధక శాఖ లో జరుగుతున్నటువంటి పి.పి.ఆర్ వ్యాక్సిన్ లోపూర్తి అవడం జరిగిందని అంతే గాక గాలికుంటు వ్యాదీ వ్యాక్సిన్ కూడా ఇవ్వడం జరుగుతుంది అని తెలియజేశారుఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు , ఎంపీడీవో రాజుకుమార్, ఎమ్మార్వో శైలేంద్ర కుమార్, సుంకేసుల గ్రామ సర్పంచ్ రమేష్, టిడిపి మాజీ మండల అధ్యక్షుడు గొట్టం శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ నాగేశ్వరావు, ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు జడ్డా రవి , ఎస్సీ సెల్ నియోజకవర్గ నాయకులు లింగాల అబ్రహం, ఎంపీటీసీలు, కూటమి పార్టీల నాయకులు, మండల వ్యవసాయ అధికారీ కే. బుజ్జి బాయి, పశు సంవర్ధక శాఖ డాక్టర్ బాలు నాయక్, సుంకేసుల వ్యవసాయ సహాయకులు,లాలు నాయక్, వెటర్నరీ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## సుంకేసుల లో ఇది మంచి ప్రభుత్వం



అగ్ని న్యూస్,పెద్దారవీడు (సెప్టెంబర్ 25): మండలంలోని సుంకేసుల గ్రామంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కూటమి ప్రభుత్వంలో చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఇంటింటికి తిరిగి ఇది మంచి ప్రభుత్వం ప్రజలకు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామ సభను ఉద్దేశించి ప్రశంగించారు.అనంతరం పొలం పిలుస్తుంది, స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమంలో ఎరిక్షన్ బాబు పాల్గొని పోస్టర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో భాగంగా పోస్టర్ ను ఎరిక్షన్ బాబు ఆవిష్కరణ చేశారు. అనంతరం సుంకేసుల గ్రామ నూతన ఎఫ్ పి షాప్ ను ప్రారంభించారు. కార్యక్రమంలో డి ఎల్ డి ఓ సాయికుమార్, బీజేపీ ఇంచార్జి ఎనుముల నాగేశ్వరరావు, అన్ని శాఖల అధికారులు, ఎన్ డి ఎ కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.





# పట్టణంలో విద్యుత్ స్మార్ట్ మీటర్లు

అగ్ని న్యూస్,మార్కాపురం (సెప్టెంబర్ 25): : మార్కాపురం టౌన్ లో బుధవారం నుంచి అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సింగల్ ఫేస్ స్మార్ట్ మీటర్లు బిగింపు మొదలైంది. మార్కాపురం పట్టణంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో స్మార్ట్ మీటర్ బిగించడం జరిగింది. వివిధ గవర్నమెంట్ ఆఫీసులు, స్కూల్స్, హాస్టల్స్ , స్ట్రీట్ లైట్,పబ్లిక్ వాటర్ స్కీం సర్వీసులు అన్నిటికీ స్మార్ట్ మీటర్ల ను బిగించడం జరుగుతుంది.త్రీఫేస్ స్మార్ట్ మీటర్లు వచ్చిన వెంటనే మిగతా గవర్నమెంటు సర్వీసులకు కూడా బిగించడం పూర్తి చేస్తారు. త్వరలో వాణిజ్య సంస్థలకు పరిశ్రమలకు కూడా స్మార్ట్ మీటర్ల ను బిగించనున్నట్లు,దీనికోసం సర్వే కూడా చేయడం జరుగుతుందని అన్నారు. విద్యుత్ మీటర్ రీడర్లు సర్వీస్ వద్దకు వెళ్ల కుండానే విద్యుత్ బిల్లు తెలుస్తుందన్నారు. మార్కాపూర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. వి. నాగేశ్వరరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.సియ్యా నాయక్, మార్కాపురం టౌన్ సిబ్బంది పర్యవేక్షణలో స్మార్ట్ మీటర్లను బిగించడం జరిగింది.

# ఘనంగా ఆచార్య దీన్ దయాళ్ జయంతి





అగ్ని న్యూస్,గిద్దలూరు (సెప్టెంబర్ 25): భారతీయ జనతా పార్టీ గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అప్పిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యం లో స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ సిబ్బంది,రోగుల మధ్య కేక్ కటింగ్ చేసి భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు ఆచార్య దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి రామాంజనేయులు, రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యవర్గ సభ్యులు పిడతల రమేష్ రెడ్డి,జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ,షఫీ,జిల్లా ఓ బి సి మోర్చ ప్రధాన కార్యదర్శి బాధుల్ల, నియోజక వర్గ ఎస్ సీ మోర్చ ఇంఛార్జి బండారి జయప్రసాద్, పట్టణ జనరల్ సెక్రటరీ మునగ నూరి రామకృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు,సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్,జిల్లా ఓ బి సి మోర్చ కార్య వర్గ సభ్యులు వీర చక్రము,రమేష్,జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ ఆర్ కాసులు జనసేన నాయకులు పాల్గొన్నారు.

# నూతన బోరు ను ప్రారంభించిన నగర పంచాయతీ చైర్మన్



అగ్ని న్యూస్,గిద్దలూరు (సెప్టెంబర్ 25): నగర పంచాయతీ పరిధిలోని 9 వ వార్డు అమ్మవారిశాల వీధిలో గల ప్రజలకు నీటి కొరత ఏర్పడింది. ఈ సమస్యను స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా అత్యవసరంగా బోరు ఏర్పాటు చేయమని సూచించారు. దీంతో నూతన బోరు కొరకు భూమి పూజ చేసి గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ టిడిపి అధ్యక్షులు షానే షావలి, తెదేపా కౌన్సిలర్లు ,నాయకులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అనుబంధ శాఖలపై అవగాహన



అగ్ని న్యూస్,కొమరోలు (సెప్టెంబర్ 25): మండలంలోని హనుమంత రాయునిపల్లి, ఎడమకళ్ళు గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి కె.రాజశ్రీ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ అనుబంధ శాఖల పథకాల పై అవగాహన కల్పించి వరి, కంది, పత్తి పైర్లను పరిశీలించి సమగ్ర యాజమాన్య పద్ధతులు వివరించారు.45 రోజులు దాటిన కందిలో లీటర్ నీటికి 3 గ్రా చొప్పున నీటిలో కరిగే గంధకం పిచికారి చేసిన వెర్రి తగులు రాకుండా నివారించవచ్చని తెలిపారు.ఉద్యాన శాఖ అధికారి విష్ణు ప్రియ మాట్లాడుతూ ఉద్యాన కూరగాయ పంటల విస్తీర్ణం పెంచడం, ఉద్యాన శాఖ ద్వారా అమలయ్యే పథకాలు, బిందు, తుంపర సేద్యం యొక్క ప్రాముఖ్యత సబ్సిడీ వివరాలను తెలియజేసి బొప్పాయి తోటను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు.పట్టు పరిశ్రమ శాఖ సాంకేతిక సహాయకులు పాండు రంగారెడ్డి వివిధ రాయితీ పథకాల గురించి రైతులకు అవగాహన ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పి. రవిచంద్ర రెడ్డి, ఎం. వి.వి. ప్రసాద్, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన

అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల (సెప్టెంబర్ 25): మండలంలోని నల్లగుంట్ల గ్రామంలో పాఠశాల విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అనే విషయంపై దోర్నాల ఎస్సై వెలగా మహేష్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా వ్యక్తులు మీ పట్ల అవాంచితంగా ప్రవర్తించడం,మీకు అసౌకర్యంగా ఉన్నట్లయితే వెంటనే మీ తల్లిదండ్రులకు లేదా పాఠశాలలోని ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. ఎప్పుడు అప్రమత్తంగా ఉండి వారిని యొక్క ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని విద్యార్థినిలకు సూచించారు.

# సేవా భారతి ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ




అగ్ని న్యూస్, మార్కాపురం (సెప్టెంబర్ 25): ఆరెస్సెస్ సేవా భారతి ఆధ్వర్యంలో బుధవారం మార్కాపురం జిల్లా వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.సేవా సప్తాహం లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సావిత్రి, డాక్టర్ గౌతమి ప్రియ, డాక్టర్ వీరాంజ నాయక్, డాక్టర్ మనోరంజన్, ఆరెస్సెస్ జిల్లా కార్యవాహ్ కోలగట్ల వెంకటేశ్వర రెడ్డి, సేవా ప్రముఖ్ జింకల రాంగోపాల్,బచ్చు రామకృష్ణ,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)